

క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు :ముసునూరు టోల్ ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్యసేవలందించాలని ఆయా వైద్యశాలల డాక్టర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య కోరారు. రెండు లారీలు, ఓ ప్రయివేట్ ట్రావెల్స్ సంస్థకు చెందిన బస్సుకు జరిగిన ప్రమాదంలో గాయపడి మెడికవర్, అపోలో, ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో చికిత్సలుపొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. అదే సమయంలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్సలు అందజేసేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న డిఎంహెచ్ఒ

ఘోర రోడ్డు ప్రమాదం

25మందికి తీవ్ర గాయాలు - ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి, జెసి, ఎంఎల్ఎ

లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలిరూరల్ : ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. 25మందికి తీవ్ర గాయాల య్యాయి. ఈసంఘటన నెల్లూరు జిల్లా కావలిరూరల్ మండలం, ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..

నెల్లూరు వైపు వెళుతోన్న గేదెల లారీని వెనుక నుంచి వస్తోన్న ఐరన్ లోడ్ లారీ వేగంగా ఢీకొట్టింది. దీంతో గేదెల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా కొట్టింది. ఐరన్ లారీ డివైడర్ దాటి ఆపోజిట్ రోడ్డులోకి దూసుకుపోయింది. అదే సమయంలో హైదరాబాదు వైపు వెళ్తున్న ప్రయివేటు ట్రావెల్ బస్సును ఐరన్‌లోడు లారీ ఢీ కొట్టింది. చిమ్మ చీకట్లో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. బస్సు శకలాల మధ్య నుంచి ప్రయాణికులు బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. సమీపంలోని హైవే మొబైల్ సిబ్బంది, పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని బస్సులోని వారందరినీ అతి కష్టం మీద బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. బస్సులో సుమారు 50 మంది ఉన్నారు. వీరిలో కొందరినీ మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ప్రమాదం జరిగినచోట ఐదుగురు మతి చెందారు. నెల్లూరులో చికిత్స పొందుతూ మరో ఇద్దరుమతి చెందారు. వాహనాలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో సుమారు మూడు కిలోమీటర్లు మేర భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, క్లీనర్, ముగ్గురు ప్రయాణికులు, గేదెల లోడు లారీ డ్రైవర్, ఐరన్ లారీ డ్రైవర్, మతి చెందారు. ఐరన్ లారీని అనుభవం లేని క్లీనర్ నడపడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ప్రమాద జరిగిన సంఘటన స్థలాన్ని ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కావలి డి.ఎస్.పి వెంకటరమణ, ఆర్‌డిఒ

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

బస్సులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీస్తున్న దృశ్యం

శీనా నాయక్, తహశీల్దార్ కె.నగేష్, రూరల్ సిఐ శ్రీనివాసరావు పరిశీలించారు. అదేవిధంగా కావలి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరిశీలించారు.

మృతుల వివరాలు

మతులు తెలంగాణ రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని డాక్టర్స్ కాలనీకి చెందిన పాలిసెట్ దీపక్, నెల్లూరు జిల్లా రాపూరు మండలం, పెనుబర్తి గ్రామానికి చెందిన తొట్టి వేణు, తమిళనాడుకు చెందిన మునిస్వామి తమిళయ్, కష్ణాజిల్లా నాగాయలంక మండలం, యేసు పురంకు చెందిన కొప్పాటి తంబి స్వామి, హైదరాబాద్ ఆక్తాపూర్ కి చెందిన అటల్ రూప, నర్సాపురానికి చెందిన అంజూరి సురేష్‌ను కావలి ఏరియా వైద్యశాలలో మతి చెందిన వారి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. వీరందరికీ కావలి ఏరియా వైద్యశాలలో శవ పరీక్షలు నిర్వహించినట్లు కావలి డిఎస్‌పి వెంకట రమణ తెలిపారు.

కర్లపాలెం నిర్వాసితుల దీక్షలు విరమణ

ఎంఎల్ఎ 'మానుగుంట' సిపిఎం నేతల సంఘీభావం

ప్రజాశక్తి-గుడ్లూరు :కర్లపాలెం నిర్వాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన జరుగుతున్న ఆందోళనను విరమించారు. గత 6 రోజులుగా జరుగుతున్న దీక్షలను సబ్ కలెక్టర్ విద్యాధరి హామీ మేరకు రాత్రి 9.00 గంటలకు విరమించారు. తొలుత ఉదయం శిబిరాన్ని ఎంఎల్ఎ మాను గుంట మహీధర రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరిం చాలని,లేకుంటే సోమ వారం వారికి మద్దతుగా నిరాహారదీక్షలో కూర్చుంటానని ప్రకటించారు. పోరాటానికి వివిధ ప్రజా సంఘాలు, పలు రాజకీయ పార్టీలు పాల్గొని మద్దతు తెలిపాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నెల్లూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎంఎల్) నాయకులు నాం చార్లు, మత్స కారుల సంఘం అధ్యక్షుడు చిన్ని రాజగోపాల్, పలువురు సర్పంచ్ లు సెట్టిపల్లి వెంకటేశ్వర్లు, సుబ్బరామయ్య , జల్లి రమణయ్య , నూత ల పా టి వెంకటేశ్వర్లు తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 6రోజులనుండి కర్లపాలెం గ్రామస్తులు ఆందోళన చేస్తుంటే అధికారులు పట్టించు కోక పోవడం బాధాకరమన్నారు. నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, రమణయ్య బాలాజీ ,మీరాయ్యా, వెంకట్ ,శ్రీను పాల్గొన్నారు.

దీక్షలు విరమణ : రాత్రి 9.00 గంటలకు నిరసన దీక్షను కర్లపాలెం గ్రామస్తులు విరమించారు. ప్యాకేజీ గురించి సబ్ కలెక్టర్ విద్యాధరి స్పష్టత ఇచ్చారు. దీక్షను విరమించిన కర్లపాలెం పల్లెకారులు...తమకు రావాల్సిన 9.90 లక్షల నష్టపరిహారాన్ని...18 ఏళ్ళ నిండిన వారిని కూడా ప్యాకేజీ లోకి అవకాశం ఇవ్వడం...వంటి తదితర డిమాండ్లకు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్పష్టత వచ్చింది. దీంతో నిరసన దీక్షను విరమించారు. రేపటి నుంచి పూర్తి స్థాయిలో పోర్టు పనులు ప్రారంభం కానున్నాయి.

సిపిఎం నేతలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

కార్పొరేట్ శక్తులకు కేంద్రం దాసోహం

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పోరేట్ శక్తుల కొమ్ము కాస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు విమర్శించారు. శనివారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగలి పుల్లయ్య అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో నిమిత్తం లేకుండా పలు చట్టాలను ఆమోదించి అమలు చేసేందుకు ప్రయత్ని స్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రైతు వ్యతిరేక చట్టాలను చట్టసభల్లో ప్రవేశపెట్టిం దన్నారు. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణ చేసి డిస్కంలు పేరుతో ప్రయివేటీకరణ చేసేందుకు ప్రయత్నిం చిందన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా వ్యవసాయా విద్యుత్ కనెక్షన్లకు, గృహాలకు సరఫరా చేసే విద్యుత్తు కనెక్షన్లకు స్మార్టు మీటర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుం దన్నారు. కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్పోరేట్ శక్తులకు ఆదాయం చేకూరే విధంగా 4 కోడ్లగా మార్పు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న వ్యవసాయ, రైతాంగం, పారిశ్రామిక, రవాణా రంగాలు సంయుక్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె, రవాణా రంగం ఒక రోజు బంద్ కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నాయన్నారు. ఆయా కార్యక్రమాలను జిల్లా, మండల కేంద్రాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కె అజయకుమార్, పెంచలనరసయ్య యానాదయ్య, రైతు సంఘాల నాయకులు మూలి వెంగయ్య, షానవాజ్, చంద్ర రాజగోపాల్ , పులిగండ్ల శ్రీరాములు, వెంకట కష్ణయ్య, వ్యవసాయ సంఘం నాయకులు పుల్లయ్య వెంకమరాజు, రైతు కూలి సంఘం నాయకురాలు సునీత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సచివాలయ భవనం ప్రారంభం

పొదలకూరు :గ్రామాలను సంపూర్ణంగా అభివద్ధి చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బిరదవోలులో శనివారం నూతన గ్రామ సచివాలయ భవనాన్ని పలు అభివద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకొచ్చామన్నారు. పొదలకూరు జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ నాయకులు పి. రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం. శేఖర్ ,శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి ఉన్నారు.

వరి పైరు పరిశీలన

ప్రజాశక్తి - లింగసముద్రం : ఈ క్రాప్ చేయించుకోని రైతులు ఇంకా ఉంటే వెంటనే చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్రహాంలింకన్ చెప్పారు. శనివారం ఆయన మండలంలోని మొగిలిచర్లలో వరి పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వరికోత దశలో రైతులు జాగ్రతలు తీసుకోవాలని, రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రస్తుతం మండలంలో 225 ఎకరాలు శనగ, 213 ఎకరాలు మినుము, 2042 ఎకరాలు పొగాకు,462 ఎకరాలు మిరప,629 ఎకరాలు వరి ఈ క్రాప్ చేసినట్లు తెలిపారు. మండలంలో అన్ని గ్రామల్లో 3791 ఈ క్రాప్ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారు కూడా వెంటనే చేయుంచుకోవాలని చెప్పారు.ప్రతి రైతు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. మొగిలిచర్ల గ్రామ వ్యవసాయ సహాయకురాలు టి.దీప ఉన్నారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అంకమ్మ తల్లి దేవాలయం, శివాలయం వద్ద ఉన్న యాచకులకు దాతల సహకారంతో భోజనం ప్యాకెట్లు శనివారం మధ్యాహ్నం పంపిణీ చేశారు. జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ సేవాసమితి ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చేతనైనంత సహాయ సహకారాలు అందించి జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు, విశ్వ, మైత్రేష్, చరణ్ తేజ పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు

నెల్లూరు :రానున్న ఎన్నికల్లో నెల్లూరు, గూడూరు శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు, పిసిసి సభ్యులు టి.బాలసుధాకర్ పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి అనుయాయులగా, కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న తనకు ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అమరావతిలోని ఆంద్ర రత్న భవన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవూరు శ్రీధర్‌రెడ్డి, రఘురాం ముదిరాజ్ తదితరులతో కలిసి దరఖాస్తును అందజేశారు.

న్యాయవాదుల సమస్యపై చర్చ

నెల్లూరు : నగరంలోని "నెల్లూరు హాస్పిటల్ హాల్"లో బహుజన లాయర్స్ ఫోరం జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అడ్వకేట్ ,బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణప్ప హాజరై మాట్లడారు. అనంతరం బహుజన న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ అధ్యక్షత వహించారు. బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కడింపాటి అనురాధ జిల్లా కన్వీనర్ బాబా అడ్వకేట్ ఆధ్వర్యంలో జిల్లా బహుజన లాయర్ ఫోరం కమిటీని ఏర్పాటు చేశారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - పొదలకూరు

మండలంలోని ప్రభగిరిపట్నం ఎస్సీ కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి సోమిరెడ్డికిఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎం. ఆనంద ప్రసాద్, కాకు పెంచలయ్య, హనుమాన్ ఆధ్వర్యంలో 16 కుటుంబాలకు చెందిన వ్యక్తులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ నాయకులు ఎం.ఆనంద్ ప్రసాద్, బొమ్మి పెంచలయ్య టిడిపి నాయకులు రావూరి కష్ణమ నాయుడు, సురేష్ రెడ్డి, దావా.పెంచలరావు తలచీరు. మస్తాన్ బాబు ఉన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు :గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో 30 మంది గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రత్యేక పరీక్షలు శనివారం నిర్వహించారు. రక్తహీనత ఉన్న మహిళలను గుర్తించి ఐరన్ లోపాన్ని నివారించడానికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.గర్భవతులు నిరంతరము పౌష్టికాహారం సేవించాలన్నారు. ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'జాబ్‌మేళా'తో యువతకు ఉద్యోగాల కల్పన

ప్రజాశక్తి-కందుకూరు

నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి జాబ్ మేళా ఉపయోగపడుతుందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివద్ధి సంస్థ,కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో శనివారం జాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతికి గా విచ్చేసిన ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళా గురించి నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం కల్పించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు ఎంతో అభివద్ధి జరుగుతుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం సంతోషకరంగా ఉందనాన్రు. కందుకూరు నియోజకవర్గం దినదిన అభివద్ధి జరుగుతుంది రామాయపట్నం పోర్టు ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మన రామాయపట్నం పోర్టు దగ్గర 250 ఎకరాల స్థలములు ఇండోస్కోప్ కంపెనీ వారు మార్చి నెల నుండి స్టార్ట్ చేస్తారన్నారు. అందులో సుమారుగా పదివేల మంది నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పించే శక్తి ఉన్న సంస్థ అన్నారు. జాబ్ మేళాలో 271మంది పాల్గొనగా117మంది ఉద్యోగాలకి ఎంపికయ్యారు. పిన్సిపాల్ యస్‌కె రియాజుద్దీన్,కె చంద్రశేఖర్,సి విజయ్ వినీల్ కుమార్,డివియస్ చంద్రశేఖర్,ఎఒ సుబ్బారెడ్డి,రామ్ ప్రసాద్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ఘనంగా 'కృష్ణ చైతన్య' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు కస్తూరి దేవి గార్డెన్స్‌లో ఉన్న కష్ణ చైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంఎల్సి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్టర్ ఆర్ వి రామచంద్రారెడ్డి, కళాశాల డైరెక్టర్ ఆర్‌వి కష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్.సి.సి క్యాడెట్స్‌కు అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల కేరింతలు ఉత్సాహాల నడుమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. అనంతరం విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రర్ రామచంద్రారెడ్డిని ఎంఎల్సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ ఆర్‌వి కష్ణారెడ్డి సత్కరించారు. మంచితనం కలగలిపిన వ్యక్తి రామచంద్రారెడ్డి అని డైరెక్టర్ ఆర్‌వి కష్ణారెడ్డి కొనియాడారు. ఎంఎల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 26 ఏళ్ల కిందట కృష్ణ చైతన్య విద్యాసంస్థలను 140 మంది విద్యార్థులతో ప్రారంభించామన్నారు. నేడు తమ కళాశాలల్లో 17 వేల మంది విద్యార్థులు విద్యను అభ్య సిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. కళాశాల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి, డీన్లు శిరీష్ బాబు, సు ధారాణి,జ్యోతి రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రమేష్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

రామచంద్రారెడ్డిని సత్కరిస్తున్న ఎంఎల్సి చంద్రశేఖర్‌రెడ్డి

'మాలకొండ' ఇఒకు ఉద్యోగోన్నతి

డిప్యూటీ కమిషనర్‌గా కెబి శ్రీనివాసరావు - పలువురు అభినందనలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మాల్యాద్రి లక్ష్మీ నృసింహాస్వామి దేవస్థానం మాలకొండ ఇఒగా పనిచేస్తున్న కెబి శ్రీనివాసరావు డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. దీంతో శనివారం మాలకొండలో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. గత నాలుగేళ్ల నుంచి మాలకొండ ఇఒగా పనిచేస్తున్న శ్రీనివాసరావు మాలకొండ అభివద్ధిలో తనదైన ముద్ర వేసి భక్తుల అభిమానాన్ని పొందారు. డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి రావడంతో జెడ్‌పిటిసి దంపతులు ఇంటూరి భారతి ఇంటూరి హరిబాబు మాలకొండలో శ్రీనివాసరావును సన్మానించారు. వైసిపి మండల కన్వీనర్ పరిటాల వీరస్వామి, జెసిఎస్ కన్వీనర్ అనుములు వెంకటేశ్వర్లు, వెంకట స్వామి మరి కొంతమంది ఆయనకు అభినందనలు తెలిపారు. అన్నదానంలో సేవ చేస్తున్న సేవకులు, అర్చకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాలకొండ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతోనే తనకు డిప్యూటీ కమిషనర్ గా పదోన్నతి వచ్చిందన్నారు. ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు.



ఇఒ కెబి శ్రీనివాసులకు అభినందనలు తెలుపుతున్న జెడ్‌పిటిసి ఇంటూరి భారతి

'టిఆర్ఆర్'లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు: తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 29వ వార్షికోత్సవ వేడుకలు, ఫెర్‌వెల్ పార్టీ శనివారం జరిగింది. ఈ వార్షికోత్సవం వేడుకలకు గణిత అధ్యాపకులు బొప్పరాజు వెంకట కాశీరత్నం సభా పరిచయం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలు నేర్పించేది నీతి నిజాయితీ అని, నిలబెట్టేది కళాశాల ఆవరణలో అని తెలిపారు. నలదలపూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు మాట్లాడుతూ నిజ జీవితం వాస్తవ పరిస్థితులు తెలుసుకోవటానికి విద్యార్థులు వారి యొక్క ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని తెలిపారు. మన కళాశాలలో 1988- 93 విద్యా సంవత్సరంలో టిఆర్ఆర్ అని గౌరవంగా చెప్పుకొని ఇంతటి స్థాయికి వచ్చానన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.మరో అతిధి చిన్నపాడు జడ్పీహెచ్ఎస్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఈ కళాశాల ఎంతోమంది విద్యార్థులను ఉన్నత భవిష్యత్తును అందించిందన్నారు. మరో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులను గౌరవించి క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు మరో ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు, ముప్పాళ్ళ హెడ్మాస్టర్ కె ఆదాము మాట్లాడారు. వార్షికోత్సవం నేపథ్యంలో విద్యార్థులకు ఆటల పోటీల బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధ్యాపకులు శిరీష ఉష సీతారావమ్మ శివకుమారి కామర్స్యాపకుడు చుండూరి బాబురావు కాశీ రత్నం హజరత్ నరసింహారావు రాజశేఖర్ కేథరిన్ చాముండేశ్వరి భాస్కర రావు కార్యాలయ సిబ్బంది అక్రమ్, ఆసిఫ్ అహ్మద్, మాధవరావు ఉన్నారు.

'ప్రకాశం'లో ముగిసిన వర్క్ షాప్

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వారం రోజుల వర్క్ షాప్ శనివారం తో విజయవంతంగా పూర్తయినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. వర్క్ షాప్ ముగింపు సభను కళాశాల స్మార్ట్ క్లాస్ రూమ్‌లో నిర్వహించారు. వర్క్ షాప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించే ఉద్యోగ నియామకాలలో ప్రాధాన్యతకు అవకాశాలు ఉంటాయి. రాష్ట్ర స్కిల్ కార్పొరేషన్ కోర్సులను, వర్క్ షాప్ లను ప్రకాశం కళాశాల యాజమాన్యం నిర్వహించే తీరు అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ రిసోర్స్ పర్సన్ బి.మహీధర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉద్యోగ నైపుణ్యాల కోసం నిర్వహించే కార్యక్రమాలను ప్రకాశం కళాశాల అందుకోవటంలో మొదటి స్థానంలో ఉంటుందన్నారు కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య. విద్యార్థులు వర్క్ షాప్‌ల ద్వారా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి.హెచ్ రవి కుమార్.అనంతరం రామయ్య మహీధర్‌ను సత్కరించి విద్యార్థులకు వర్క్ షాప్ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ఈ.సి.ఈ విభాగ అధ్యాపకులు డాక్టర్ కె. హనుమంతరావు, ఐ. రామకోటేశ్వరరావు, యన్.శ్రీహరి, యస్.మాధవ, జి. సురేష్, యస్. కె మస్తాన్ వలి మరియు కిషోర్ కష్ణ లు పాల్గొన్నారు.

సర్టిఫికేట్లు అందుకున్న విద్యార్థులు

ప్రజలకు భరోసా కల్పించేందుకు 'శంఖారావం' : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు, జగన్ అరాచకాలను ఎండగట్టేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం పేరుతో మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజ కవర్గాల్లో శంఖా రావం పేరుతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియ చేస్తారని తెలిపారు. నిరుద్యోగంతో యువత, ధరలు, చార్జీల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని తెలిపారు. ప్రతిరోజు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ఉపాధ్యక్షుడు రవిచంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకష్ణ, చుండూరి శ్రీను, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు ఉన్నారు.

'కందుకూరు'లో 'వంకి' పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు

ఆదిశంకర విద్యాసంస్థల అధినేత వంకి పెంచలయ్య శనివారం కందుకూరు నియోజకవర్గంలో అడుగు పెట్టారు. ముందుగా ఉలవపాడు లోని రాజుపాలెం వద్ద షిరిడి సాయి మందిరంలో ప్రస్తుత శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డిని ఆయన కలిశారు. కొంతసేపు మాట్లాడుకున్నారు. ఆ తర్వాత వలేటివారిపాలెం మండలంలో మాలకొండ క్షేత్రానికి వెళ్లారు. అక్కడే లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. పూజలు చేశారు. ప్రజాశక్తి ఆయనతో ఫోన్లో మాట్లాడింది. కందుకూరులో కార్యాలయం, ఇల్లు చూసు కునేందుకు వచ్చానని పెంచలయ్య చెప్పారు. కార్యాలయం తీసుకున్న వెంటనే కందుకూరు నియోజకవర్గంలో కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. పెంచలయ్య గానీ, ఆయన కుమార్తెలలో ఒకరికి గానీ కందుకూరు నియోజకవర్గ టికెట్ ఇవ్వాలని వైసిపి అధిష్టానం యోచిస్తున్న విషయం తెలిసిందే.



మాలకొండలో పూజలు చేసేందుకు చెరుకున్న వంకి పెంచలయ్య

క్షతగాత్రులకు సిపిఐ నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-కావలి రూరల్ : జాతీయ రహదారి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద రెండు లారీలు, ఒక ప్రయివేట్ ట్రావెల్ బస్సు ఢీకొని ఘోరరోడ్డు ప్రమాదంలో గాయపడి కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కావలి నియోజక వర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గయ్యలు శనివారం పరామర్శించారు. కావలి ఏరియా హాస్పిటల్ బాధితులను కలిసి జరిగిన ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి కోలుకునేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లను కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు తక్షణం స్పందించి క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారని డాక్టర్లు వెంటనే వారికి వైద్య సేవలు అందించి కొంతమంది ప్రాణాలు నిలబెట్టారన్నారు. పోలీసులకు, డాక్టర్లకు దామా అంకయ్య అభినందనలు తెలిపారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించాలని, క్షతగాత్రులకు పూర్తి మెడికల్ ఖర్చులు భరించాలన్నారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం బాధకరమని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

క్షతగాత్రులకు కావ్య కృష్ణారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి టోల్‌ప్లాజా వద్ద రెండు లారీలు, ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొని శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఘోర ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కావలి టిడిపి ఇన్‌ఛార్జి కావ్య కృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. కావలి ఏరియా హాస్పిటల్‌కు చేరుకొని బాధితులను పరామర్శించి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి తక్షణం కోలుకునేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లను కోరారు. జరిగిన ప్రమాదం తనతోపాటు, కావలి నియోజకవర్గ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తక్షణం స్పందించి క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారని, డాక్టర్లు వెంటనే వారికి వైద్య సేవలు అందించి కొంతమంది ప్రాణాలు నిలబెట్టారన్నారు. పోలీసులకు, డాక్టర్లకు ఆయన అభినందనలు తెలిపారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్కరికి రూ.25లక్షల వంతున ప్రభుత్వం తక్షణ పరిహారం అందించాలని, క్షతగాత్రులకు పూర్తి మెడికల్ ఖర్చులు భరించాలని ఆయన కోరారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం బాధించిందని, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామం వద్ద బుచ్చి రైల్వే అండర్ గ్రౌండ్ వద్ద 6న సుమారు 70సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో ఉండడంతో విశ్వనాధరావుపేట పంచాయతీ-2 కార్యదర్శి రాయి చైతన్య వ్యక్తిని గుర్తించి 108 సహాయంతో కావలి ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతుండగా శుక్రవారం రాత్రి ఆ వ్యక్తి మరణించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసినవారు బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు తెలియచేయాలని ఎస్ఐ నెంబర్9440796338, కావలిరూరల్ సిఐ 9449796334, కావలి డి.ఎస్.పి. 9440796333 నెంబర్‌కు తెలియజేయాలని బిట్రగుంట ఎస్‌ఐ శేఖర్ బాబు తెలిపారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్లో సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ సంరక్షణలో ఉన్న 32మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల పేర్లపై పోస్టాఫీసులో ప్రతినెల రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి.జానకి రామ్, అడ్వకేట్ మల్లి.సూర్యనారాయణ, సంస్థ సభ్యులు బుర్రా.రఘు కుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజ నేయులు, ఎమ్ఎమ్ ప్రసాద్ రావు,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానకి రామ్, సూర్య నారాయణలు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా మరో నలుగురు పిల్లల్ని దత్తత తీసుకున్న పెద్దపూరుపాడు నివాసులు అనుమాలశెట్టి.నరేంద్ర - జ్యోతి దంపతులకు, కొత్తపల్లి నివాసులు డాక్టర్ పులి. షకీల - డాక్టర్ శ్రీధర్ రెడ్డి దంపతులకు, కావలి పట్టణం నివాసులు డాక్టర్ పార్థసారథి రాజు - డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

వైసిపిలో టిడిపి నాయకుల చేరిక

ప్రజాశక్తి-కావలి : టిడిపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ తెలుగు యువత కార్యదర్శి పులి శివకోటయ్య యాదవ్, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో, ఎంఎల్ఎ నివాసంలో శనివారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పులి శివకోటయ్యయాదవ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి వివిధ స్థాయిల్లో సేవలు చేశానని, అన్నగారి పాలిటిక్స్ తెలుగుదేశం పార్టీ లేని సమయంలో టిడిపికి అండగా నిలబడి పార్టీని నిలబెట్టానన్నారు. నాన్ లోకల్ అయిన కావ్య కృష్ణారెడ్డికి ఇన్‌ఛార్జి పదవి ఇవ్వడంతో మనస్తాపానికి గురయ్యానన్నారు. టిడిపికి ఏనాడు సేవలు చేయని కృష్ణారెడ్డికి ఇన్‌ఛార్జి పదవి ఎలా ఇస్తారని, ఎప్పుడు ఆ పార్టీలో ఉంటారో తెలియని వారికి ఇన్‌ఛార్జి పదవి ఇచ్చారని, అటువంటి అక్రమాలను చూసి కావ్య కృష్ణారెడ్డి దగ్గర పని చేసేందుకు సిద్ధంగా లేనని కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసేందుకు వైసిపి పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జంపాని రాఘవులు, వీకుర్తి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బుజ్జమ్మకు 'మన్నేటి' నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి : జనసం బుజ్జమ్మ మృతదేహాన్ని మన ఫౌండేషన్ అధినేత మాజీ ఎంఎస్‌టి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి సందర్శించి ఘన నివాళి అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం ఉదయగిరి స్టేట్ బ్యాంక్ కాలనీలో మృతిచెందిన జనసం బుజ్జమ్మ మృతదేహానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ముందుగా కుటుంబసభ్యులను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంకయ్య, జ్యోతి, గాజుల రంతజాని, లక్ష్మ వెంకటేశ్వర్లరెడ్డి, బాబు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో జంగిల్ క్లియరెన్స్ తొలగింపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచి వెండిపల్లి.జయంతి, వైసిపి నాయకులు ఉడత.చిన్న రత్తయ్య, మన్నేపల్లి.తిరుపతయ్యల ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో పలు వీధుల్లో జంగిల్ క్లియరెన్స్ జెసిబి ద్వారా తొలగించేందుకు పనులు ప్రారంభించారు. గ్రామ సర్పంచి వెండిపల్లి.జయంతి మాట్లాడుతూ గ్రామంలో వీధులలో ఇరువైపుల ముళ్లపోదలు పెరిగిపోవడంతో గ్రామం పరిశుభ్రంగా ఉండాలని ముళ్లపోదల వీధి దీపాలు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రవి, తదితరులున్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇందుకూరుపేట స్టేషన్ పరిధిలోని టిపిగూడూరు మండలం, కోడూరు పంచాయతీ మజారా పాతపాలెం క్రాస్ రోడ్ వద్ద అక్రమ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తుమ్మల విజయ కుమార్ అనే వ్యక్తి నుంచి 66 మద్యం సీసాలు, ద్విచక్ర వాహనం (ఏపీ 26 పి 0928) స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడు విజయకుమార్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు. ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : నెల్లూరు నియోజకవర్గంలోని 27వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ చంద్రమౌళి నగర్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి మంజూరు చేసిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సందర్శించారు. ఈ మేరకు శనివారం 27వ డివిజన్ ఇన్చార్జ్ సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులను హలో వైసిపి నాయకులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ఎంఎస్ఎం డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసిపి అధికార ప్రతినిధి లంక రామశివారెడ్డి, మల్లిబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, షేక్ బాబు పాల్గొన్నారు.

పెన్నానది ఒడ్డున క్షుద్రపూజలు

ప్రజాశక్తి-కోవూరు : బుచ్చి మండలం, దామరమడుగు పంచాయతీ దిగువు పల్లిపాలెం పెన్నానది వద్ద ఒడ్డున శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు.. గ్రామంలో రెండు నెలల క్రితం ఈ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసిన విషయం విధితమే. నదిలో వేకువజామున వివిధ ప్రాంతాల నుంచి స్నానం చేసేందుకు ప్రజలు, గ్రామస్తులు వస్తుంటారు. ఇలాంటి బొమ్మలు వేయడంతో ఆందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు నిఘాపెట్టాలని గ్రామస్తులు, సిమ్మర్స్ కోరుతున్నారు.

కార్మికుల హక్కుల కోసం సిఐటియు పోరాటం

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రామిక వర్గంపై శ్రమ దోపిడీని నివారించవచ్చు.. అదే దృఢ విశ్వాసంతో సిఐటియు పని చేస్తుందని, అందులో భాగంగా విఒఎల సమస్యల కోసం సిఐటియు అండగా పోరాటాలు చేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్, సిపిఎం కార్యాలయంలో నాలుగు మండలాల వెలుగు విఒఎలతో సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు 40రోజులు సమ్మె చేసి 11 డిమాండ్లలో పది డిమాండ్లు సాధించారని, అంగన్‌వాడీలు సిఐటియు యూనియన్ అనుబంధం సంఘంలో ఉండడం వల్ల సిఐటియు వాళ్ల సమస్యల కోసం అండగా ఉండి పోరాడి సాధించడం జరిగిందన్నారు. సిఐటియు దేశంలోనే బలమైన యూనియన్ అని కార్మికుల పక్షాన పోరాడి హక్కుల సాధించడంలో నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ఆర్‌టిసి, ఎల్ఐసి, అంగన్‌వాడీ, ఆశా, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఉద్యోగ సంఘాలు సిఐటియు యూనియన్ అనుబంధ సంఘంలో ఉంటూ అనేక ఉద్యమాలు చేసి వారి డిమాండ్లను సాధించుకున్నారన్నారు. విఒఎలుకు సిఐటియు అండగా ఉంటుందని, సమస్యల కోసం సిఐటియు తరపున అండగా ఉండి పోరాడుతామని పిలుపునిచ్చారు. ఎపి వెలుగు విఒఎల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ విఒఎలు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు యూనియన్ సంఘంలో చేరడంతో సమస్యలు పరిష్కరించుకునేందుకు సిఐటియు మనకు అండగా ఉండి పోరాడుతుందన్నారు. అందుకు మీరంతా ఒక తాటిపైకి రావాలని, గతంలో రూ.10వేలు, ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పుడు రూ.8వేలు ఇస్తుందని, ఆ జీతం కుటుంబ పోషణకు సరిపోతుందా అని ప్రశ్నించారు. రకరకాల స్కీములు పెట్టి పనిభారం పెట్టడం సరికాదన్నారు. విఒఎలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం చేజర్ల, అనంతసాగరం, కలువాయి, మర్రిపాడు మండలాల విఒఎలు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి కొండమూరు హాజరత్తయ్య మాట్లాడుతూ (సిఐటియు) సెంట్రల్ ట్రేడ్ యూనియన్ భారతదేశంలో అనేక ఉద్యోగ సంఘాలతో కలిసి వారి డిమాండ్ల కోసం ఉద్యమాలు చేసి పోరాడిన యూనియన్ అని తెలియజేశారు. 2002లో కార్మిక మంత్రిత్వ శాఖ గణాకాల ప్రకారం సిఐటియులో దాదాపు 32,22,532మంది ప్రతినిధులు ఉన్నారన్నారు. ఉద్యోగుల ఆర్థిక, సామాజిక హక్కులపై నిరంతరం శ్రమిస్తుందని సూచించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, అనంతసాగరం సిఐటియు కార్యదర్శి అన్వర్‌బాషా, మర్రిపాడు విఒఎ బిబాషా, చేజర్ల, కలువాయి, మర్రిపాడు, అనంతసాగరం మండలాల విఒఎలు పాల్గొన్నారు.

ఖమర్‌బాబుకు పార్టీ కండువాకప్పుతున్న క్రిష్ణారెడ్డి

కావలి వైసిపికి మరో బిగ్‌షాక్

- టిడిపిలో చేరిన ఖమర్ బాబు దంపతులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 8వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ షేక్ షాకీరా, ఆమె భర్త వైసిపి నాయకుడు షేక్.ఖమర్‌బాబు శనివారం టిడిపిలో చేరారు. కావలి టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి ఖమర్ బాబు దంపతులకు టిడిపి కండువా కప్పి, పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని క్రిష్ణారెడ్డి వారికి భరోసా కల్పించారు. దాంతో కావలి మున్సిపాలిటీలో వైసిపికి మంచి ఎదురుదెబ్బ తగిలింది.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రజలకు వైద్యసేవలు అంది స్తూ, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు వైద్యం చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన సన్నుబోయిన అరుణకుమారి ఆమె భర్త వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో వైద్యం చేయించగా, అందుకోసం లక్షల రూపాయల ఖర్చు అయ్యాయని, అయినప్పటికీ కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఎ మేకపాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పరిస్థితిని వివరించి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయాలని విన్నవించారు. స్పందించిన ముఖ్యమంత్రి సిఎం సహాయనిధి ద్వారా రూ.5లక్షలకు మంజూరు చేయించారు. అలాగే సన్నుబోయిన అరుణ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో అందజేశారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి ప్రభుత్వంగా అందరి మనన్నలు పొందుతున్న జగనన్న ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రభుత్వ వైద్యాన్ని అందరికి అందుబాటులోకి తెస్తూనే ఆపదలో ఉన్న ఆపన్నలను ఆదుకునేందుకు ఆర్థిక సహాయాలు అందజేస్తుందన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్ పేట మండలం దూబగుంట గ్రామానికి చెందిన సూరం మాలకొండయ్య అనారోగ్యంతో ఆపరేషన్ కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఒసి మంజూరు చేయించాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి విన్నవించారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.10లక్షలు ఎల్ఒసి మంజూరు చేయించి శనివారం అక్బరాబాదులో జరిగిన సంగం-కలిగిరి రహదారి రోడ్డు పునరుద్ధరణ కార్యక్రమ సభలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎల్ఒసి పత్రాన్ని మాలకొండారెడ్డికి అందజేశారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి ప్రభుత్వంగా అందరి మనన్నలు పొందుతున్న జగనన్న ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనేలక్ష్యంగా పనిచేస్తుందని, ప్రభుత్వ వైద్యాన్ని అందరికి అందుబాటులోకి తెస్తూనే ఆపదలో ఉన్న ఆపన్నలను ఆదుకునేందుకు ఆర్థిక సహాయాలు అందజేస్తుందన్నారు.

మాట్లాడుతున్న మారుబోయిన రాజా

దేశవ్యాప్త బంద్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా ఆటో యూనియన్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పిలుపిచ్చారు. మండలంలోని మైపాడు బీచ్ వద్ద నిర్వహించిన ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్లు 106 (1)106(2) తక్షణం రద్దు చేయాలని కోరుతూ 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టంలోని ప్రమాదకర సెక్షన్ కారణంగా డ్రైవర్లు అశాంతికి ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ చట్టం కారణంగా డ్రైవర్లు జైల్లో ఉండాల్సి వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఈ చట్టాన్ని అమలు చేయడంపై ఆయన ఆగ్రహం వెలిబుచ్చారు. దాని కారణంగా రవాణా రంగం దెబ్బతింటుంద న్నారు. కార్యక్రమంలో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు బర్రె ప్రసాద్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై లోకేష్ 'శంఖారావం'

మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకు సిఎం జగన్‌మోహన్ రెడ్డి, వైసిపి నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన రణనినాథమే "శంఖారావం" అని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటించి, జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుం డగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని, ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. శంఖారావం ద్వారా బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని తెలిపారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించి జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారన్నారు. వైసిపి నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసానిచ్చారన్నారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలను కున్నా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో అడ్డంకులు ఎదురయ్యాయ న్నారు. పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా శంఖారావం చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్‌తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా అధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, కార్యదర్శి జ్యోతిబాబురావు, ఏగూరి చంద్రశేఖర్, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కూరపాటి ప్రసాద్, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనుకి హాని జరిగితే సిఎందే బాధ్యత

నినాదాలు చేస్తున్న దళిత నాయకులు

ప్రజాశక్తి-అల్లూరు

కోడికత్తి కేసులో ఇటీవల విడుదలైన బాధితుడు శ్రీనుకు ఏమైనా హాని జరిగితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే బాధ్యత వహించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన చేపట్టారు. కోడికత్తి శ్రీను ముఖ్యమంత్రిపై దాడిచేసిన కేసులో ప్రథమ నిందితుడు అయినందుకు కోడికత్తి హైడ్రామాను కప్పిపుచ్చడానికి కోడికత్తి శ్రీనును ఏదో ఒక దళితుడితో హత్య చేసే సూచనలు ఉన్నాయన్నారు. కోడికత్తి శ్రీనును హత్య చేస్తే కేసు క్లోజ్ అవుతుందనే ఉద్దేశంతో ఉన్నారని తెలిపారు. ఈ కేసులో ప్రధాన సాక్షి ఎపి ముఖ్యమంత్రి కాబట్టి ఈ డ్రామా అంతా బయటకు వస్తుందని, కోడి కత్తి శ్రీనును హత్య చేయవచ్చన్నారు. గతంలో కూడా మొద్దు శ్రీను లాంటి వారిని జైలులో చంపిన దాఖలాలు ఉన్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం శ్రీనుకు రక్షణ కల్పించాలన్నారు. ఏద్కైనా హాని జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఈ కేసులో జాతీయ విచారణ దర్యాప్తు సంస్థ పరిధిలో ఉన్నందున కోడికత్తి శ్రీను కేసు తప్పుదారి పట్టించే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కోడికత్తి శ్రీను కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఆరు సంవత్సరాలు ఆర్థికంగానూ, మానసికంగానూ వేదనకు గురయ్యారని తెలిపారు. గవర్నర్ జోక్యం కల్పించుకొని శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సాదు ప్రసాద్, దానం దాసు, ఏసుపోగు కోటయ్య, చౌటూరి వెంకటరత్నం, కాకాణి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-కావలి

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావు నగర్ పి.హెచ్.సి., డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి. వైద్యులు డాక్టర్ రమ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవడం ద్వారా మాతృ, శిశు మరణాలు నివారించవచ్చని, రక్త హీనతను అధిగమించాలంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భిణులు డాక్టర్ల సలహాలు పాటిస్తూ తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. తదుపరి డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పోలిక్, కాల్సియం, విటమిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, సూపర్‌వైజర్ సుగుణమ్మ, ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పొంగూరు గ్రామంలో శనివారం 104 వాహనం ద్వారా ప్రాథమిక కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శాంతి మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామస్తులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో మురుగు నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవా లని, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. కొబ్బరి చిప్పలు, టైర్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఆమెవెంట ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

తెలుగు రత్నాలకు గౌరవంపై హర్షం

ప్రజాశక్తి-కావలి

తెలుగు జాతిరత్నాలను పురస్కరించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రముఖ న్యాయవాది ఇస్కల సాయిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. బహుభాషా కోవిదుడు, ఉమ్మడి ఎపి మాజీ ముఖ్యమంత్రి, విదేశాంగ విధానంలో దేశాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకుని వచ్చిన వ్యక్తి, అపర చాణక్యుడు, దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశ పెట్టిన మాజీ ప్రధాని పి.వి.నరసింహా రావుకి భారతరత్న అవార్డు ఇవ్వడం భారత దేశానికి, ముఖ్యంగా తెలుగు ప్రజలకు చాలా సంతోషకరమన్నారు. ఇటీవల కాలంలో సమాజంలో తన గళంతో అనేక కీలక పదవులు పోషించి ప్రజలకు విలువలు నేర్పిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకి, సమాజంలోని ప్రజలను తన నటన ద్వారా చైతన్య పరుస్తూ సేవలు అందించిన మెగా స్టార్ చిరంజీవికి, కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డులు ప్రదానం చేయడం తెలుగు వారైన మన అందరికీ గర్వకారణమన్నారు.

ప్రతిపక్ష నేతలపై దాడులు

మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సర్వేలన్నీ టిడిపి-జనసేన కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించి అధికారం చేపట్టబోతుందని చెబుతుండడంతో వైసిపికి వణుకు పుడుతుందని దాంతో అధికారంతో పోలీసు బలగాలతో ప్రతిపక్ష నేతలపై దాడులు చేస్తూ భయభ్రాంతులను కలిగిస్తున్నారని వీటిని లెక్క చేయమని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగూరు నారాయణ నివాసంపై దాడులు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయన్నారు. నారాయణ హుందాతనంగా రాజకీయం చేస్తారన్నారు. టిడిపి నేతలను, కార్యకర్తలను భయభ్రాంతులు చేసేందుకు వందలాది పోలీసులతో తనిఖీలు నిర్వహించార న్నారు. వైసిపి దాడులను లెక్క చేయమని వైసిపికి ఓటమి తప్పదని తెలిసి అధికారం ఉంది కదా అని ఇలాంటి దాడులకు పాల్పడుతోందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎంతకాలం ప్రతిపక్ష నేతలను వేధిస్తారన్నారు. ఏ క్షణమైన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. వైసిపి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారులు కూడా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ఆలోచనతో వ్యవహరించాలని సూచించారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని మల్లికార్జున పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దె కిషోర్ ఆధ్వర్యంలో యువకులు శనివారం యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పూల చంద్రశేఖర్ వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పూల చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. కేంద్రంలో పార్టీ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా లభిస్తుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ మండలంలో ఎంతో మంది యువత కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ సభ్యులు మద్దినేటి శరత్, రాయపు సుధీర్, పామంజి మల్లికార్జున్, శివ, ఉప్పల మస్తానయ్య గౌడ్, కల్లూరు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం

ప్రజాశక్తి-నెల్లూరు

ఆశా వర్కర్ల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి హాజరయ్యేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశాలు భారీ స్థాయిలో తరలి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆశాలు చేపట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సహకారంతో బస్సులను, రైళ్లను తనిఖీలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆశాలను అదుపులోకి తీసుకోని పోలీసు స్టేషన్లకు తరలించారు. మరి కొంతమంది ఆశా వర్కర్స్ ఇంటి వద్దకు పోలీసు వెళ్లి మహాధర్నాకు హాజరు కాకూడదని, హాజరైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ముందస్తు నోటీసులు అందజేసి గృహ నిర్బంధం చేశారు. ప్రభుత్వం ఎన్ని విధాలుగా మహాధర్నాలో ఆశాలు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పోలీసు అక్రమ అరెస్టులను నిరసిస్తూ జిల్లాలోని ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, కావలి, జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు, మానవహారం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అధికార పార్టీకి చెందిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసేందుకు టికెట్టు కేటాయించేందుకు అధిష్టానం సుముఖత వ్యక్తం చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పాలనపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రామాయపట్నం పోర్టు నిర్మాణానికి సహకరిస్తామని కర్లపాళెం వాసులకు 2021లో చేసిన హామీలు విస్మరించారంటూ ఆరోపణ చేస్తూ నిరవధిక ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను వేరే ప్రాంతానికి తరలిస్తున్నారని, అదే జరిగితే కొన్నివేల కుటుంబాలు రోడ్డున పడుతాయని ప్రతిపక్ష పార్టీ, కార్మికుల తరపున ట్రేడ్ యూనియన్లు ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నాయి. అందుకు తగిన విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాయి. మాజీ మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంపై ఔషధ నియంత్రణ తనిఖీ అధికారుల దాడుల పేరుతో ఐటి, టాస్క్‌ఫోర్సు సిబ్బంది, దాదాపుగా 150మంది పోలీసు సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. నగర నియోజకవర్గం వైసిపి శ్రేణులు అంతర్గత విభేదాలతో తుపాన్ వచ్చే ముందు సముద్రం ఎంతటి ప్రశాంతంగా ఉంటుందో అదే విధంగా ఉంది. కారణం నగర వైసిపి అభ్యర్థిగా ముమ్మరంగా ప్రచారం చేపట్టిన మాజీ మంత్రి అనిల్ కుమార్‌ను మరో ప్రాంతానికి సాగనంపడంలో ఒక వర్గం సఫలమైంది. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను ఎక్కడ నుంచి అయినా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఇప్పటి వరకు తాను ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గానికి తన ముఖ్య అనుచరుడైన కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, మైనార్టీ నాయకుడికి అవకాశం కల్పించాలని కోరుతూ పావులు కదిపి సఫలమయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న తనకు తెలియకుండా, తన అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నగర నియోజకవర్గానికి మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడంతో అలకభూని పార్టీ అధిష్టానికి సైతం అందుబాటులో లేకుండా అజ్ఞాతం లోకి వెళ్లిపోయారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తుల్లో భాగంగా ఎవరికి అవకాశం కల్పించినా అధికార పక్షాన్ని ఓడించాలన్న లక్ష్యంతోనే పనిచేస్తామంటూ ప్రచారం చేస్తూ, ఎవరికి వారే పోటీ చేసే అవకాశం తమ పార్టీకే కావాలని ప్రయత్నాలు చేస్తు, ప్రచారాలు చేసుకుంటు పోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రకరకాల ప్రయివేట్ సంస్థల పేరుతో సర్వేలు నిర్వహించామని, అధికార పక్షానికి, ప్రతిపక్షానికి కొద్ది శాతం మాత్రమే తేడా ఉందని ఫలితాలను సోషల్ మీడియాను ఆధారంగా చేసుకొని విడుదల చేస్తున్నాయి. ఎన్నికలు సంఘం నోటిఫికేషన్ విడుదల చేసే సమయానికి ఎన్ని మార్పులు చేర్పులు జరుగుతాయో వేచి చూడాల్సి ఉంది.

వీక్షణం

Before The IV^th Addl. Motor Accident Claims Tribunal : Nellore
I.A.No. 751 / 2023
M.V.O.P.No. 486 / 2021
Gopireddy Radha
- Petitioner / 1st Claiment
Versus
1. **Otturu Venkata Seshaiah** (Driver) and 3 others - Respondents
5. **Nakka Satyanarayana**
- Proposed Party / 5th Respondent

Notice to Proposed party / R5

Nakka Styanarayana, S/o not known, owner of the car bearing no. AP-39-FM-2887 and Resident of D.No.26-3-1608, Railway Track, Old Vedayapalem, Nellore.

పై నెంబరు కేసులో పిటిషనరు / క్లైయిమెంటు మిమ్మల్ని పై వారి కోర్టులో ప్రపోజ్డ్ పార్టీ చేర్చమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే21-2-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.వి. కళ్యాణ్ కుమార్, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, నెల్లూరు.